## గ్రామసభలతో రైతులకు బహుళ ప్రయోజనాలు



రాయపర్తి: పెర్కవేడు సభలో మాట్లాడుతున్న ఆర్డీవో

రాయపర్తి/ఖిలావరంగల్, జూన్ 10: భూ భారతి గ్రామసభలతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వరంగల్ ఆర్డీవో కె.సత్యపాల్‌రెడ్డి అన్నారు. మండల రెవెన్యూ శాఖ సారథ్యంలో మంగళవారం పెర్కవేడు, కొత్తూరులో గ్రామ సభలు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూ సమస్యలపై అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డీటీ గంకిడి శ్రీనివాస్‌రెడ్డి, గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, తోట సంధ్యారాణి, సర్వేయర్ వీరస్వామి, రెవెన్యూ ఉద్యోగులు కిరణ్మయి, మురళీ కృష్ణ నాయక్, నర్సయ్య, అంకూస్, ఎల్లయ్య, స్వప్న, స్వాతి, పద్మ, శిరీష, మహ్మద్ అఫ్జల్‌పాషా, శ్రవణ్‌కుమార్, సోమయ్య, అవేజుద్దీన్, కార్యదర్శులు అజ్మీరా వెంకటేశ్‌నాయక్, మహ్మద్ ఆస్మ పాల్గొన్నారు. అలాగే, ఖిలావరంగల్, బొల్లికుంటలో భూ భారతి గ్రామ రెవెన్యూ సభలను 37, 38 డివిజన్ల కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION TELANGANA, AT: HYDERABAD
FA 813 of 2024 IN
CC 11 of 2023
(On the file of Dist Commission- Warangal)
Between
The General Manager, Reliance General Insurance Co Ltd & Anr ...Appellants
AND
Gopagani Pratap ...Respondent
To,
Gopagani Pratap, S/o. Shankaraiah, Age: 61 yrs,Occ: Rtd Teacher, R/o. H.No 2-9-1024, 100 ft road, Near IPC Church, Waddepally, Hanmakonda City & Dist.
The above named Appellant Insurance Company filed an appeal before the State Commission of Telangana at Hyderabad challenging the order of the Dist Commission Warangal passed in the above CC. The notice sent to you was returned with an endorsement "Addressee left" The correct address of yours is not known. Hence the Hon'ble State Commission ordered substitute service of notice to you. Take notice the above matter is posted to 19th June 2025 at 10.30 AM for your appearance. If you fail to appear on the said date the matter will be decided against you. Hence fail not.
Issued by the order of the State Commission
Counsel for Appellants
SURI SRAVAN KUMAR, Advocate
211, Gulrez Apts, Rajbhavan Road, Somajiguda, Hyderabad - 500 082.
Mob : 9866375635/ 73821 84312

### ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

రాయపర్తి, జూన్ 10: తిర్మలాయపల్లి కేజీబీవీలో ఇంటర్‌లో ప్రవేశాలకు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న స్పెషల్ ఆఫీసర్ బుర్ర కవిత తెలిపారు. ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో మొదటి, ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థినులను వినియోగించుకోవాలని సూచించారు.

### భూగర్భ జలాల సంరక్షణ పనుల తనిఖీ

సంగెం, జూన్ 10: మండలంలోని గుంటూరుపల్లి, గవిచర్ల, కాపులకనపర్తి, రాంచంద్రాపురం, పల్లార్‌గూడ, మొండ్రాయి, నల్లబెల్లి, చింతలపల్లిలో భూగర్భ జలాల సంరక్షణ పనులను జిల్లా నోడల్ అధికారి డి.చైతన్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జల సంచాయ్-జల భగీరథ కార్యక్రమంలో భాగంగా నేషనల్ వాటర్ మిషన్‌కు సంబంధించిన పనులైన ఇంకుడు గుంతలు, పాంఫాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్, స్ట్రక్చర్ పనులను పరిశీలించారు.

# అన్నదాతలు ముందస్తు నాట్లు వేసుకోవాలి

- పాకాల ఆయకట్టులో ఆలస్యం చేయొద్దు
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం, జూన్ 10: పాకాల ఆయకట్టులో రైతులు ముందస్తుగా వరినాట్లు వేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్రలో భాగంగా మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాకాల ఆయకట్టులో వానకాలం సీజన్‌లో ఆలస్యంగా వరినాట్లు వేసుకోవడం వల్ల పంటలకు చీడపీడల ముప్పు ఉంటుందన్నారు. అదే విధంగా జిల్లా మొత్తం ధాన్యం కొనుగోళ్లు పూర్తయినా పాకాల ఆయకట్టులో ధాన్యం ఉండడంతో కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. వానకాలం ఆలస్యం అయితే ఆ ప్రభావం యాసంగి పంటపై పడుతున్నదని గుర్తుచేశారు. వరి కోతల సమయంలో అకాల వర్షాలు పడి అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జూలై మొదటి వారంలో నాట్లు వేసుకోవడానికి సమాయత్తం కావాలని కోరారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య మాట్లాడుతూ రైతులు పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు ఎమ్మెల్యే, కలెక్టర్ విత్తన బస్తాలు అందజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.



రైతులకు విత్తన ప్యాకెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కార్యక్రమంలో డీఏవో అనురాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఏడీఆర్ ఉమారెడ్డి, శాస్త్రవేత్తలు శ్రీధర్, రాజు, వెంకన్న, ఇరిగేషన్ ఈఈ సుదర్శన్ రావు, ఏడీఏ దామోదర్‌రెడ్డి, హరిబాబు, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పాకాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

పాకాలను పర్యాటకంగా అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని కలెక్టర్ సత్యశారద అన్నారు. పాకాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆమె డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్‌తో కలిసి పరిశీలించారు. సరస్సులో బోటింగ్ చేశారు. బ్యాటరీ కారులో వెళ్లి పాకాల అందాలను వీక్షించారు. పాకాలలో ఔషధ మొక్కల పార్కుకు పూర్వవైభవం తీసుకురావాలన్నారు. పిల్లల పార్కును మరింత అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటకులు రాత్రివేళల్లో గడిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మండలకేంద్రంలో నిర్వహించిన భూ భారతి సదస్సును పరిశీలించారు. దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్వో రవికిరణ్, డీఏవో ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణ, డీటీ రాజా రేణుక, డీఆర్వో రీనా, అటవీ అధికారులు పాల్గొన్నారు.

### బాలికలను బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి

చెన్నారావుపేట: సమాజంలో బాలికలను బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలని యూనిసెఫ్ చీఫ్ జాలాలం తపస్సే అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో స్నేహ కిశోర బాలికల వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో బాలికలను గొప్పగా తీర్చిదిద్దాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన స్నేహ బాలికల కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా విజయవంతం చేశారన్నారు. డీఆర్డీవో కౌసల్యాదేవి, రాష్ట్ర ప్రాజెక్ట్ డిజైనర్ జమున, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సెర్ప్ జెండర్ సీనియర్ అడ్వైజర్ రేణుకాదేవి, ప్రాజెక్ట్ మేనేజర్ సరిత, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడిపై పోలీసుల దౌర్జన్యం

**రాత్రి సమయంలో ఇబ్బంది పడిన బాధిత కుటుంబం**

వర్ధన్నపేట, జూన్ 10: కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తిపై పోలీసులు దౌర్జన్యం చేసిన ఘటన వర్ధన్నపేట సమీపంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. వరంగల్‌లో నివాసముంటున్న మామిడాల బాలకృష్ణ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి బైక్‌పై మండలంలోని రామవరం గ్రామానికి వెళ్తున్నాడు. కోనారెడ్డి చెరువు కట్ట వద్ద వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు బాలకృష్ణ వెళ్తన్న బైక్‌ను ఆపి డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్ట్ చేశారు. మద్యం తాగి ఉండడంతో పోలీసులు బైక్ తాళం చెవి తీసుకున్నారు. కుటుంబ సమస్య కారణంగా తమ అత్తగారింటికి వెళ్తున్నామని బాలకృష్ణ భార్య పోలీసులను వేడుకుంది. రాత్రి కావడంతో తాము రామవరం గ్రామానికి వెళ్లడం ఇబ్బందిగా మారుతుందని కోరినా పోలీసులు వినిపించుకోకుండా ద్విచక్ర వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాత్రి సమయంలో తమను చెరువుకట్ట వద్ద వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని బాలకృష్ణ, అతడి భార్య విలేకరుల ముందు తమ గోడు వెల్లబోసుకున్నారు.



అధికారులకు ఆదేశాలిస్తున్న మేయర్ సుధారాణి

### వాహనాలకు మరమ్మతులు చేయాలి

వరంగల్, జూన్ 10: వెహికిల్ షెడ్‌కు వచ్చిన వాహనాలకు యుద్ధప్రాతిపదిన మరమ్మతులు చేయాలని మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బాలసముద్రంలోని వెహికిల్ షెడ్‌ను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. పారిశుద్ధ్య వాహనాల మరమ్మతు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెహికిల్ షెడ్‌లో ఉన్న 41 స్వచ్ఛ ఆటోలు, 9 ట్రాక్టర్లు, 4 డంపర్ ఫేసర్లు, 4 జేసీబీలు, 2 ఇటాచీలు, 4 కంపాక్టర్ల మరమ్మతును వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఈఈ మహేందర్, డీఈ శివానంద్, ఏఈలు సంతోష్‌కుమార్, ఫణి పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న 3వ డివిజన్ కార్పొరేటర్

### క్రీడాకారులకు అభినందనలు

కాశీబుగ్గ, జూన్ 10: ఇటీవల జరిగిన 47వ అంతర్ జిల్లాల బాల బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నాయి. జిల్లా బాలబాలికల జట్టులో పైడిపల్లికి చెందిన జి.ఐశ్వర్య, బాలుర జట్టులో జన్ను చందు, గట్టు చరన్‌తేజ్, జె.శ్రీచరన్, జి.చరణ్‌తేజ్, జి.రామ్‌చరణ్ ప్రతిభ కనబర్చగా, 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణి అనిల్ మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్, జై జవాన్ జై కిసాన్ స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు ఇట్యాల శ్రీనివాస్, జన్ను కుమార్, చింతం పురుషోత్తం, గట్టు సంపత్, చెక్కర స్వామి, జన్ను సారంగపాణి, లింగం సంపత్, సతీశ్ పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

### శిశువుల పాలిట సంజీవని రోటా వైరస్ వ్యాక్సిన్ : డీఎంహెచ్‌వో

వరంగల్‌చౌరస్తా, జూన్ 10: రోటా వైరస్ వ్యాక్సిన్ శిశువుల పాలిట సంజీవనిగా పని చేస్తుందని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు అన్నారు. వ్యాక్సిన్ వినియోగం, ఈవిన్ నెట్‌వర్క్ పోర్టల్‌పై మంగళవారం జిల్లా కార్యాలయంలో వైద్యులు, సూపర్‌వైజర్లు, ఫార్మసీ, నర్సింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిశు మరణాల రేటును తగ్గించడంలోపాటు విరోచనాలు, వాంతులు, జ్వరం, కడుపునొప్పి, మూత్రవిసర్జన, బరువు తగ్గడంపై రోటా వైరస్ వ్యాక్సిన్ పని చేస్తుందన్నారు. శిశువు 6, 10, 14 వారాల వయస్సులో ఈ వ్యాక్సిన్‌ను నోటి ద్వారా అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బందికి వ్యాక్సిన్ నిల్వ విధానం, వినియోగ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోర్టల్ నమోదుపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాశ్, ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు పాల్గొన్నారు.

### కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఖిలావరంగల్, జూన్ 10: గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ సత్యశారదను కలిసి వినతి పత్రం అందజేశారు. ఫేషియల్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా అటెండెన్స్ వేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. అలాగే, 18 నెలల నుంచి నిధులు విడుదల కాకపోవడం వల్ల కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శుల పదోన్నతులు, నాలుగేళ్లను సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఓపీఎస్ కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని వినతిపత్రంలో కోరారు. జేఏసీ నాయకులు గగులోత్ యాకూబ్‌నాయక్, దబ్బేట కృషంరాజు, దయ్యాల సదానందం పాల్గొన్నారు.



కోటలో చారిత్రక కట్టడాలను వీక్షిస్తున్న ట్రైనీ ఐఏఎస్‌లు

### కోటను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

ఖిలావరంగల్, జూన్ 10: చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న 2024 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్‌లు మంగళవారం సందర్శించారు. కీర్తితోరణాలు, ఖుష్‌మహల్, ఏకశిలా గుట్ట తదితర కట్టడాలను వీక్షించారు. కాకతీయుల చరిత్రతోపాటు కట్టడాల విశిష్టతను అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ వివరించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

దుగ్గొండి, జూన్ 10: రైతులు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో అధికారులు కృషి చేస్తున్నట్లు చైర్‌పర్సన్ వేణుగోపాలాచారి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, వినియోగదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అధికారుల పనితీరుపై సదస్సులో తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ నిలదీశారు. వ్యవసాయానికి విద్యుత్ లైన్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గృహలక్ష్మి పథకంలో అందరికీ ఉచిత విద్యుత్ అందడం లేదన్నారు. వ్యవసాయ బావుల కనెక్షన్ కోసం డీడీలు తీసి ఏళ్లు గడుస్తున్నా మంజూరు చేయడం లేదన్నారు. ముద్దునురులో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాలని రైతులు కోరారు. గుడి మహేశ్వరంలో సర్వీస్ లైన్ కోసం అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ మెంబర్ ఆర్.చరణ్‌దాస్, కె.రమేశ్, టెక్నికల్ మెంబర్ మందరపు రమణరావు, డీఈ తిరుపతి, ఏడీఈలు నరేశ్, లక్ష్మణ్, రాజేశ్, ఏఈ రామ్మూర్తి, ప్రత్యూష, వినయ్, రాణి, శిరీష పాల్గొన్నారు.



గొర్రెకుంటలో ఇండ్ల పనులను ప్రారంభిస్తున్న ప్రకాశ్‌రెడ్డి

### అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తాం

గీసుగొండ/ఖిలావరంగల్, జూన్ 10: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 15 డివిజన్ గొర్రెకుంటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మంగళవారం ఆయన ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, మున్సిపల్ అధికారులు కృష్ణమూర్తి, నాయకులు కొమురారెడ్డి, సంతోష్ పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ ఖిలావరంగల్ మండలంలోని వసంతపురంలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. 93 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.



ఒకచోటకు చేరిన కుటుంబ సభ్యులు

### తండ్రీకొడుకులను కలిపిన పోలీసులు

నెక్కొండ, జూన్ 10: కుటుంబ గొడవ కారణంగా రెండేళ్లుగా పాత స్కూల్ బిల్డింగ్‌లో నివాసముంటున్న తల్లిదండ్రులను పోలీసులు కొడుకు, కోడలి చెంతకు చేర్చిన ఘటన మండలంలోని తోపనపల్లిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కందికొండ మల్లయ్య-వీరలక్ష్మి రెండేళ్ల క్రితం కొడుకు ప్రభాకర్, కోడలు రజితతో గొడవపడ్డారు. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వచ్చి అదే గ్రామంలోని పాత పాఠశాల భవనంలో ఉంటున్నారు. సమాచారం తెలుసుకున్న నెక్కొండ ఎస్సై మహేందర్ తండ్రీ కొడుకును పిలిపించి కౌన్సెలింగ్ వచ్చారు. అనంతరం తల్లిదండ్రులను కొడుకు వద్దకు పంపించారు. అందరూ కలిసి ఉండాలని సూచించారు.



శ్రవణ్‌కుమార్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు

### 3 ఉద్యోగాలు సాధించిన యువకుడు

రాయపర్తి, జూన్ 10: మండలంలోని పెర్కవేడుకు చెందిన బొమ్మెర శ్రవణ్‌కుమార్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. గ్రూప్- 4లో కొలువు సాధించి వర్ధన్నపేటలోని సామాజిక దవాఖానలో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరాడు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాల్లోనూ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. బొమ్మెర రమాదేవి-వీరస్వామిగౌడ్ దంపతుల కుమారుడు శ్రవణ్‌కుమార్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 2007-08 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ పూర్తి చేశాడు. 2008-14 వరకు బాసరలో ట్రిపుల్ ఐటీ మెకానికల్ విభాగంలో బీటెక్ పూర్తి చేశాడు. తల్లి రమాదేవి ఐకేపీ యానిమేటర్‌గా విధులు నిర్వర్తిస్తుండగా, తండ్రి వీరస్వామి టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడిగా పని చేస్తున్నాడు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్రవణ్‌కుమార్‌ను తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

### 'శిథిల హాస్టల్ భవనాన్ని పునరుద్ధరించాలి'

నల్లబెల్లి, జూన్ 10: శిథిలమైన బీసీ హాస్టల్ భవనాన్ని పునరుద్ధరించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి పుష్పలతను మంగళవారం ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ భవనం పూర్తిగా శిథిలమైందని, వెంటనే స్పందించి ఎస్సీ హాస్టల్ భవనంలోకి బీసీ హాస్టల్ విద్యార్థులకు మార్చాలని కోరారు. ఆయన వెంట నాయకులు పులి రమేశ్, శ్రీకాంత్, భరత్, ప్రణయ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

## కాంగ్రెస్ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఆర్‌బీఎస్ మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి**

నర్సంపేట, జూన్ 10: కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రైతు బంధు సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నర్సంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కిందన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో తెచ్చిన నిధులతోనే పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక్క రూపాయి తేలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా, కలిసికట్టుగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతె జయపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, బండి రమేశ్, తాళ్లపల్లి రాంప్రసాద్, కడారి కుమారస్వామి, బండి ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ పాల్గొన్నారు.

## విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి



నర్సంపేట: మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త వెంకట్‌రెడ్డి

నర్సంపేట, జూన్ 10: విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని భాంజీపేట జీపీ కార్యాలయ ఆవరణలో మంగళవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. రైతులు పంటల సాగులో తక్కువ యూరియా వాడాలని, అధికారుల సూచన మేరకే రసాయనాలు వినియోగించాలని కోరారు. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రైతు పాటించాలన్నారు. తక్కువ నీటిని వినియోగించాలని, నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేయాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు విధిగా రసీదు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మానసరెడ్డి, ఏవో కృష్ణకుమార్, ఏఈవోలు మెండు అశోక్, శ్యామ్, సంధ్య పాల్గొన్నారు.

### నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

నెక్కొండ/సంగెం: రైతులు పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.భార్గవి, శాస్త్రవేత్త డాక్టర్ వై.అర్చనకారుణి అన్నారు. మండలంలోని నాగారంలో మంగళవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం జరిగింది. యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, సిఫారసు చేసిన మేరకే రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడాలని సూచించారు. సదస్సులో ఏఈవో ఎస్.అఖిల్ పాల్గొన్నారు. సంగెం మండలంలోని గాంధీనగలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ఓంప్రకాశ్ రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని, ఏవో చట్ట యాకయ్య, ఏఈవో కార్తీక్, కార్యదర్శి శ్రావణి పాల్గొన్నారు.

## వార్డు విభజనలో పారదర్శకత పాటించాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

నర్సంపేట, జూన్ 10: వార్డు విభజనలో మున్సిపల్ అధికారులు పారదర్శకత పాటించాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భాస్కర్‌ను మంగళవారం బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్శనాయక్‌తండా, ముత్తోజిపేట, కమలాపురం, ముగ్దుంపురం, రాజపల్లిలో ఒక్కో వార్డు, మహేశ్వరం, రాములునాయక్‌తండాలో మూడు చొప్పున విలీన గ్రామాల్లో మొత్తం పది వార్డులుగా విభజించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మచ్చిక నర్సయ్యగౌడ్, బండి రమేశ్, తాళ్లపల్లి రాంప్రసాద్, కడారి కుమారస్వామి, బండి ప్రవీణ్, వాసం కరుణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## నిరంతర నిఘాతోనే పటిష్ట భద్రత: ఏసీపీ



జాగ్రత్తలు తెలియజేస్తున్న ఏసీపీ నందిరామ్

వరంగల్‌చౌరస్తా, జూన్ 10: విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, నిరంతర నిఘాతోనే పటిష్ట భద్రత కల్పించడం సాధ్యమవుతుందని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ అన్నారు. ఎంజీఎం హాస్పిటల్ వార్డు ఇన్‌చార్జిలు, సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా వాహనాలు, సెల్‌ఫోన్ల దొంగతనాలపై ఎక్కువ మొత్తంలో ఫిర్యాదు వస్తున్నాయన్నారు. హాస్పిటల్ ఆవరణలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. దవాఖాన సిబ్బంది బాధ్యతాయుతంగా మెలగాలని కోరారు. సదస్సులో మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, వైద్యాధికారులు, వార్డు ఇన్‌చార్జిలు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### మద్యానికి బానిసై యువకుడి మృతి

నెక్కొండ, జూన్ 10: అధిక మోతాదులో మద్యం తాగి యువకుడు మృతి చెందిన ఘటన నెక్కొండలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్‌కు చెందిన వాంకుడోత్ బద్య(38) మద్యానికి బానిసయ్యాడు. భార్యాపిల్లలను వదిలేసి నెక్కొండలో చిత్తుకాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం అధికంగా మద్యం తాగి మృతి చెందాడు. మృతుడి భార్య శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**జ్యోతిష్యం చెప్పబడును**
★ శ్రీమేడారం ఓంశక్తి జ్యోతిషాలయం. విద్య, ఉద్యోగం, విదేశీప్రయాణం, వ్యాపారం, నాగదోషము, నరగోశ ప్రేమించుకున్న వారు దూరం అవటం, ఎన్ని సంబంధాలు వచ్చినా పెళ్లి కుదరకపోవడం, సంతానం లేకపోవడం, భార్య, భర్తల మధ్య కలహాలు రావటం మరియు ఎటువంటి సమస్యలకైన శాశ్వత పరిష్కారం 3 రోజులలో 100% చేయబడును. అన్ని మతాల వారికి జ్యోతిష్యం చెప్పబడును. గురూజీ కోయరాజు : రాజు గారు. సంప్ర: సెల్: 9912280354.
NTW-337017

**WANTED**
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

**CHANGE OF NAME**
★I, the undersigned MOHAMMED YOUSUF, S/o MD ISMAIL ZABEEULLAH (New Name), previously called MOHAMMED YOUSUF, S/o ISMAIL (Old Name), and R/o H.No. 11-23-1822, L.B. Nagar Warangal Dist-506002, T.G. India, and solomly declare.
NTW-17694

**CHANGE OF NAME**
★I, 'MAMIDALA ANNAPOOORNA (Old Name), W/o PRAKASH MAMIDALA R/o H. No. 1-9-965, Postal Colony, Hanamkonda 506001, T.G. Have changed my name from MAMIDALA ANNAPOOORNA to 'MAMIDALA ANNAPURNA (New Name) W/o. MAMIDALA PRAKASH and for all future purposes.
NTW-17693

**CHANGE OF NAME**
★I, NASREEN FATHIMA HASEEBUNNISA BEGUM, W/o MOHAMMED ABDUL MUBEEN R/o H.No. 3-1-279. Kakatiya Colony, HNK. T.G. Have changed my name to HASEEBUNNISA BEGUM from now on, I will be known as HASEEBUNNISA BEGUM for all purposes.
NTW-6705

**పేరు మార్పు**
నేను అనగా శ్రీలత .T R/o H.No. 5-8-128, కిషన్‌పురా, నయీంనగర్, హన్మకొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పిన్-506 001. నా పూర్వపు పేరు అయిన శ్రీలత .T (పాతపేరు) నుండి కుప్పిరాల శ్రీలత (నూతన పేరు) గా మార్చబడుతున్నది. దీని ప్రకారమే ఇక మీదట నా యొక్క రికార్డులలో మరియు లావాదేవీలను ఈ పేరు ప్రకారమే జరుపబడును.

**పాస్‌పోర్ట్ పోయినది**
నేను, ఎస్. ప్రజ్ఞా యొక్క పాస్‌పోర్ట్ నెం. V6966236 గల పాస్‌పోర్టు నేను ఇల్లు ఖాళీ చేస్తున్న సమయంలో పోయినది. కావున ఎవరికి అయిన దొరికితే వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెం.
9121564713

**WANTED HOSPITAL STAFF**
★PHARMACY BOYS (Experienced)
★LAB TECHNICIANS (Experienced)
★COMPUTER OPERATORS & SUPERVISORS
Guardian Hospital, Mulugu 'X' Road, WGL. 12 to 2 PM.
NTW-522

**CHANGE OF NAME**
★I, DUBAKKA ASHWIN DUTT, R/o. 2-7-109/2, Bus Stand Road, Warangal - Jangoan-506 167, TS. Changed My Name as DUBBAKA ASHWINI DUTT, S/o. Dubbaka Anjaneyulu.
NT-343084

**CHANGE OF NAME**
★I, ADLURI GEETHA RANI, W/o. Late Adluri Rajeshwar Rao, R/o. H.No. 23-6-194/A/310, Akruthi Avenue, Shyampet, Hunter Road, Hanamakonda, Warangal Urban, TS, Pin-506 001, have Changed My Name from "GEETHA RANI to ADLURI GEETHA RANI" for future purpose.
NT-325286

★I, RESHMA SULTHANA SHAIK (New Name), W/o. Riyaz Pasha Shaik, R/o. 1-24, Pangidi (Vi), Erlapudi (Po), Raghunathapalem (Mdl), Khammam, have Changed My Name from "RESHMA SULTHANA SAYDU" (Old Name) to "RESHMA SULTHANA SHAIK" (New Name) for all future purposes.
NT-336391

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565